W W W.EPAPER.MAHADAILY.COM
# మహా పత్రిక

26-2-2026 వరంగల్


04

## బ్రహ్మోత్సవాలలో స్వామివారికి విశిష్ట పూజలు

శ్రీ బాలా నగర వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు ఉదయం సుప్రభాత సేవ అనంతరం అగ్ని ప్రతిష్ట, ధ్వజారోహణం, పూర్ణాహుతి తీర్థ అన్న ప్రసాద గోష్ఠి అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం సా యంత్రం 4 00 నుంచి 6 00 గంటల వరకు నారాయణీయం సామూహిక పారాయణం శ్రీ శ్రీ శ్రీ జీయర్ స్వామి వారిచే శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం లోని శ్రీమద్ భగవద్గీత పోటీలలో సువర్ణ పథకం సాధించిన వారి జీయర్ స్వామి వారిచే మంగళా శాసనంలు ఇచ్చారు. అనంతరం స్వామి వారు శేష వాహనంలో నగరం లోని పుర వీధులలో విహరించారు.


06

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

ఇంటర్ వార్షిక పరీక్షలు బుధవారం నుండి ప్రశాంతంగా ప్రారంభమైనట్లు జిల్లా మాధ్యమిక విద్యాధికారి డాక్టర్. శ్రీధర్ సుమన్ తెలిపారు. ఇంటర్ బోర్డు ఆదేశాల 26 థియరీ పరీక్షా కేంద్రాల్లో పరీక్షా నిర్వహణను కూలంక శంగా పరిశీలించడానికి పలు పర్యవేక్షక బృందాలను నియమించినట్లు తెలిపారు.



04

## డబ్బు కోసం బావను హత్య చేసిన మరదలు

తేదీ 24.02.2026 రోజున సిద్దాపూర్ గ్రామంలో బాల్నే మొగిలి తన ఇంటి వెనకాల మరణించి ఉన్నాడని తన కొడుకు బాల్నే రాజకుమార్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన హసన్పర్తి ఇన్స్పెక్టర్ వట్టే చేరాలు  దర్యాప్తు నిర్వహించి, బుధవారం నిందితు రాలు వంగ ఇందిర, తండ్రి లేట్ నారాయణ, వయస్సు 48, కులం గౌడ్ ను నమ్మదగిన సమాచారం మేరకు వంగపాడు గ్రామ శివారులో ఒఆర్ఆర్ దగ్గర అరెస్టు చేసి విచారించగా నిందితురాలు హత్యకు ఉపయోగించిన కత్తినీ కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.


04

### ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన
## జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ వడ్డేపల్లి లోని ప్రభుత్వ పింగిలి బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్  పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ బుధవారం తనిఖీ చేశారు.  పరీక్షా కేంద్రంలోని పలు తరగతి గదులలో పరీక్ష జరుగుతున్న తీరును కలెక్టర్ స్నేహ శబరీష్   పరిశీలించారు. పరీక్షకు ఎంతమంది విద్యార్థులకు గాను ఎంతమంది హాజరయ్యారని డిఐఈవో ఎ. గోపాల్, పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ సునీత, డిపార్ట్మెంటల్ అధికారి  రమేష్ లను కలెక్టర్ అడిగి  తెలుసుకున్నారు.



# యువత చూపు నాయిని వైపు




- ప్రజా పాలనలో మేము సైతం అని కదిలిన యువత
- కాంగ్రెస్ పార్టీలో చేరిన 100 మంది యువకులు
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే నాయిని

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమం పట్ల యువత భారీగానే ఆసక్తులవుతున్నారు.  ఈ మేరకు నియోజకవర్గ పరిధిలో సుమారు 100 యువకులు స్వచ్ఛందంగా కాంగ్రెస్ నాయకులు పల్లె రాహుల్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ చేరారు. వారికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

హన్మకొండ మహా

06

# నాగర్ కర్నూల్ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం

## పసిపాప చావుకు కారణమైన వారిపై చర్యలు తీసుకోని దద్దమ్మ ప్రభుత్వం

## సిపిఐ ఎంఎల్ కార్యదర్శి ఉడుగుల లింగన్న



**తొర్రూరు మహా:** 78 సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశంలో కూడా కుల అహంకారం, అధికార దుర్వినియోగం, సామాజిక అన్యాయం ఇంకా కొన సాగుతుండటం అత్యంత విషాదకరమని నాగర్ కర్నూల్ జిల్లాలో చాకలి (రజక) సమాజానికి చెందిన కేవలం 2 నెలల శిశువును కాలితో తన్నడం వలన ప్రాణాలు కోల్పోయిన ఘటన సమాజంలోని అసమానతలు, దౌర్జన్య పాలన, కుల ఆధిపత్య రాజకీయాల క్రూర రూపాన్ని బహిర్గతం చేస్తోందని సిపిఐ ఎంఎల్ కార్యదర్శి ఉడుగుల లింగన్న అన్నారు. ఈ ఘటనలో నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న రెడ్డి సర్పంచ్, అతని అనుచరులను ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడం రాష్ట్ర ప్రభుత్వ వైఖరి పై తీవ్రమైన అనుమానాలు కలిగిస్తోందని అన్నారు. సంఘటన జరిగి వారం రోజులు గడిచిన అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధిత కుటుంబానికి జరిగిన అన్యాయాన్ని మరింత పెంచుతోందని ఇది సాధారణ క్రిమినల్ కేసు మాత్రమే కాదు, ఇది సామాజిక న్యాయానికి, రాజ్యాంగ విలువలకు సవాలు విసిరిన ఘటనగా చెప్పుకోవచ్చు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాలోనే ఇటువంటి దారుణమైన ఘటన జరిగి, ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం గుడ్డి దద్దమ్మ పాలనకు నిదర్శనంగా నిలుస్తోందని మండిపడ్డారు. రాజ్యాంగం సమానత్వం హామీ ఇస్తే, నేలమీద మాత్రం పేదలు, దళితులు, బలహీన వర్గాలపై దౌర్జన్యాలు జరుగుతూనే ఉండటం పాలకుల వైఫల్యాన్ని స్పష్టంగా చూపుతోంది. ఈ ఘటన కేవలం ఒక కుటుంబం పట్ల జరిగిన అన్యాయం మాత్రమే కాదు; ఇది కుల ఆధిపత్య సామాజిక నిర్మాణం ఇంకా గ్రామీణ సమాజంలో ఎంత బలంగా ఉందో తెలియజేసే ఘోర ఉదాహరణ. అధికారంలో ఉన్నవారికి చట్టాలు వర్తించవు, పేదలకు మాత్రం వెంటనే వర్తిస్తాయి అన్న భావన ప్రజల్లో బలపడేలా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. చట్టం ముందు అందరూ సమానమని చెప్పే ప్రభుత్వాలు, ప్రభావశీలుల విషయంలో మాత్రం మౌనం పాటించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని హెచ్చరించారు. పాలక వర్గాలు న్యాయాన్ని ఆలస్యం చేయడం అంటే న్యాయాన్ని నిరాకరించడం అనే విషయాన్ని గుర్తించాలి. ఒక అమాయక శిశువు ప్రాణం కోల్పోయిన ఘటనపై వెంటనే స్పందించాల్సిన ప్రభుత్వం రాజకీయ లెక్కలు వేసుకుంటూ మౌనంగా ఉండటం అత్యంత దారుణం. బాధిత కుటుంబానికి రక్షణ, న్యాయం, పరిహారం అందించడంలో విఫలమైతే ప్రజల ఆగ్రహం సహజమే. సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగన్న మాట్లాడుతూ -- నిందితులైన సర్పంచ్ తో పాటు అతని అనుచరులను వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి తక్షణ న్యాయం చేయాలని, ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిర్ర యాకన్న, ఎస్.కే. సాజన్, శ్రీనివాస్, శాంతి తదితరులు పాల్గొన్నారు.

# 10లో విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించాలి

## ఎంఈఓ బుదారపు శ్రీనివాస్ శ్రీనివాస్






**తొర్రూరు మహా:** పెద్ద వంగర మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎంఈఓ బుదారపు శ్రీనివాస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పదవ తరగతిలో 100% శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. 10/10 సాధనకు విద్యార్థులను ఉపాధ్యాయులను సన్నద్ధం చేస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ విద్యార్థులకు మెరుగైన స్పెషల్ క్లాసులు నిర్వహిస్తూ ప్రతి పాఠశాలను ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ విద్యార్థులు అత్యధిక స్థాయిలో ఉత్తీర్ణత సాధించే విధంగా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్నామని దీని విద్యార్థులు ఉపయోగించుకోవాలని ఆయన తెలియజేశారు ఇంటి వద్ద తల్లిదండ్రులు కూడా బాధ్యతాయుతంగా తమ పిల్లల పై శ్రద్ధ వహించాలని ప్రభుత్వ బడుల్లో ఉన్న విద్యార్థులు మెరుగైన విద్యను వారి జ్ఞానాన్ని మెరుగుపరుచుకునే విధంగా సహకరించాలని విద్యార్థులకు అండగా నిలబడాలని ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని తెలిపారు. ఇందుకు ప్రతి ఒక్క విద్యార్థి కష్టంతో కాకుండా ఇష్టపడి చదవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

### కాంగ్రెస్ నాయకులు దుండి వెంకటేశ్వర్లు

**తొర్రూరు మహా:** దంతాలపల్లి మండలం నిదానపురం గ్రామంలో హరిజన వాడలో డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామ చంద్రనాయక్ సహాయ సహకారాలతో సి ఆర్ ఆర్ నిధులతో రూ.5 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగింది. ఈ రోడ్డు నిర్మాణం చేపట్టడం ద్వారా హరిజన కాలనీ వాసుల ఎన్నో ఏండ్ల కల నెరవేరింది.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్ నిదానపురం గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలుపుతున్నారని దుండి వెంకటేశ్వర్లు తెలిపారు.

# సమయానికి వాహనాలు ట్రాన్స్ఫర్ స్టేషన్‌కు చేరుకోవాలి

## తడి పొడి చెత్త ను వేరుగా సేకరించాలి .. బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

**మహా వరంగల్ బ్యూరో:** చెత్త తరలింపు వాహనాలు నిర్దేశిత సమయానికి ట్రాన్స్ఫర్ స్టేషన్ కు చేరుకోవాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులకు సూచించారు. బుధవారం హన్మకొండ లోని బాల సముద్రం లో బల్దియా నిర్వహిస్తున్న ట్రాన్స్ఫర్ స్టేషన్ లో ఆకస్మికం గా తనిఖీలు నిర్వహించి వాహన మరమత్తుల తీరుతో పాటు తడి పొడి చెత్త సేకరణ విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకొని సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ వెహికల్ షెడ్ కు చేరే స్వచ్ఛ ఆటో లు వాహనాలు తడి పొడి చెత్తను వేరుగా తీసుకు వస్తున్నాయా? అని అడిగి తెలుసుకొని ఎన్ని వాహనాలు మరమ్మత్తులు చేపట్టుటకు షెడ్ లో ఉన్నాయన్న కమిషనర్ కాంపాక్టర్ ల స్థితిగతులను ఈ ఈ నీ అడిగి తెలుసుకున్నారు. తడి పొడి చెత్త ను వేరుగా సేకరించాలని ఆయా చెత్త సేకరణ వాహనాలు ఏ ప్రాంతాల్లో సేకరణ జరుపుతున్నాయని, ఏ సమయానికి ట్రాన్స్ఫర్ స్టేషన్ కు చేరుతున్నాయని, చెత్త తరలింపు ట్రాక్టర్లు జే సి బి ల తో పాటు వివిధ



శానిటేషన్ వాహనాల కదలికల గురించి ఏం హెచ్ ఓ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ లు మాధవి లత మహేందర్ డి ఈ రాజ్ కుమార్ సానిటరీ సూపర్ వైజర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాళీ ప్రసాద్ రావు

**హన్మకొండ మహా:** పరకాల నియోజకవర్గం 16వ డివిజన్ ధర్మారం గ్రామానికి చెందిన గట్టి కొప్పుల శ్రీలత రమేష్ కూతురు శ్రీవాణి సుజన్ కుమార్ వివాహ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో బీజేపీ రాష్ట్ర నాయకులు పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు తో కలిసి జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 16వ డివిజన్ అధ్యక్షులు జిలిగపు ప్రసన్న రాంప్రసాద్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గట్టి కొప్పుల రాంబాబు జిల్లా ప్రధాన కార్యదర్శి సంద్ర మధు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ ఈఎస్ఐ ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తా

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- ఈఎస్ఐ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీ, జిల్లా కలెక్టర్
- మెరుగైన వైద్యంతో పాటు ఔషధాలు అందుబాటులో ఉండాలి



**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ ఈఎస్ఐ ఆసుపత్రిని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అవుట్‌పేషెంట్ విభాగం, ఇన్‌పేషెంట్ వార్డులు, మందుల సరఫరా, వైద్య సేవల పరిస్థితిని ఎంపీ స్వయంగా పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న చికిత్సపై వివరాలు తెలుసుకున్నారు. వరంగల్ జిల్లాకు త్వరలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, మెగా టెక్స్టైల్ పార్క్, విమానాశ్రయం వంటి మూడు ప్రధాన ప్రాజెక్టులు రానున్న నేపథ్యంలో కార్మికుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య తెలిపారు. ఈ కారణంగా చికిత్స కోసం ఈఎస్ఐ ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య మరింత పెరుగుతుందని పేర్కొంటూ, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆసుపత్రి సౌకర్యాలను ఇప్పటినుంచే బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే ఈఎస్ఐ ఆసుపత్రిని తనిఖీ చేసినట్లు ఎంపీ వెల్లడించారు.

అనంతరం ఆసుపత్రి వైద్యులు, నర్సులు, సిబ్బందితో సమావేశమై ఆసుపత్రి నిర్వహణ, సౌకర్యాల లోటుపాట్లు, సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. వైద్యుల ఖాళీల భర్తీ, మందుల కొరత, శానిటేషన్ పరిస్థితుల పై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రికి అవసరమైన నిధులు, వసతులు తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కార దిశగా కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రతను మెరుగుపరచడంతో పాటు జంగిల్ క్లియరెన్స్ చేపట్టి తక్షణమే శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ బి. సాంబశివరావు, ఆసుపత్రి సివిల్ సర్జన్స్ డాక్టర్ స్వరాజ్యలక్ష్మి, డాక్టర్ అశోక్, డాక్టర్ రామచంద్ర, ఆర్ ఎం ఓ డాక్టర్ యుగేందర్ ఇతర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# టౌన్ ప్లానింగ్ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

- నిబంధనలు ఉల్లంఘించిన వారి పై చర్యలు తీసుకోవాలి
- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
- పట్టణ ప్రణాళిక విభాగ అధికారులతో సమీక్ష



**మహా వరంగల్ బ్యూరో:** బల్దియా లో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించిన ఫిర్యాదులను ఆలస్యం చేయకుండా తక్షణమే పరిష్కరించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్‌లో పట్టణ ప్రణాళిక విభాగ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కమిషనర్ పాల్గొని, పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి వినతుల పై విభాగాల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగర ప్రజలు గ్రీవెన్స్‌లో అందజేసిన ప్రతి ఫిర్యాదును అధికారులు అత్యంత ప్రాధాన్యతగా పరిగణించాలని సూచించారు. ఫిర్యాదులకు అనుగుణంగా వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడానికి క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపట్టి, అవసరమైతే నోటీసులు జారీ చేయాలని తెలిపారు. చట్టం నిర్దేశించిన నియమ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా, సమర్థవంతంగా సమస్యలకు పరిష్కారం చూపాలని ఆదేశించారు. అలాగే, అనుమతులులేని నిర్మాణాలు, నియమావళి ఉల్లంఘనలు వంటి అంశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, నగర అభివృద్ధి ప్రణాళికకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రజలకు న్యాయం జరిగేలా, ఫిర్యాదుల పరిష్కారంలో వేగం తో పాటు నాణ్యత రెండూ సమన్వయంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఏసీపీలు ఖలీల్, శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్, నుస్రత్, రజిత, టీపీఎస్, టీపిబీఓలు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నియంత్రణకు చర్యలు చేపట్టాలి

## హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ రవి

**హన్మకొండ మహా:** గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు పోలీస్, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణ కు సంబంధించిన వివిధ శాఖల అధికారులు, యూనివర్సిటీలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కూడిన జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు వివిధ శాఖలు తీసుకుంటున్న చర్యల గురించి శాఖల వారీగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి, ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని అన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై వీలైనంత ఎక్కువగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు నిర్వహించే సమావేశాల్లోను మత్తు పదార్థాల వాటిల్లే అనర్థాలపై అవగాహన కల్పించాలని డీఈవో కు సూచించారు. సంబంధిత శాఖల అధికారులు సమావేశంలో పాల్గొనేలా చూడాలని అన్నారు. అనంతరం సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో నెలలో ఒకరోజులో కొంత సమయాన్ని మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేవిధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. కళాశాలల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. హాస్టల్స్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని అన్నారు. గంజాయి, ఇతర మత్తుపదార్థాలు విక్రయించే వారి సమాచారాన్ని అందజేయాలని సూచించారు. వివిధ శాఖల సమన్వయంతో డ్రగ్స్ నియంత్రణకు చర్యలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో పరకాల ఆర్డీవో డాక్టర్ కన్నం నారాయణ, డీఈవో ఎల్. వి. గిరిరాజ్ గౌడ్, డీఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, హనుమకొండ, కాజీపేట, పరకాల ఏసీపీలు నరసింహారావు, ప్రశాంత్ రెడ్డి, సతీష్ బాబు, ఎన్సీడీపీఓ డాక్టర్ శ్రీనివాస్, డీ డబ్ల్యు ఓ విశ్వజ, కేఎంసీ నుండి డాక్టర్ సంధ్య, డాక్టర్ అనిత రెడ్డి, ఎన్ఐ టీ , కేయూ, ఎస్సార్ యూనివర్సిటీలతోపాటు కిట్స్, వివిధ శాఖల అధికారులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



మహా పత్రిక
ANN తెలుగు

# వరంగల్ ఎంపీకి అరుదైన గౌరవం

## వరంగల్ ఎంపీ డా. కడియం కావ్యకు అంతర్జాతీయ పార్లమెంటరీ బాధ్యత



**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కు అరుదైన గౌరవం దక్కింది. ఇటీవల ఏర్పాటు చేసిన ఇండియా, సౌదీ అరేబియా పార్లమెంటరీ ఫ్రెండ్‌షిప్ గ్రూప్ సభ్యురాలిగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ను లోక్‌సభ స్పీకర్ నామినేట్ చేశారు. ఈ మేరకు లోక్‌సభ సెక్రటేరియట్ (కాన్ఫరెన్స్ అండ్ ప్రోటోకాల్ బ్రాంచ్) అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. భారతదేశం సౌదీ అరేబియా మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడం, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో సహకారాన్ని విస్తరించడమే లక్ష్యంగా ఈ పార్లమెంటరీ ఫ్రెండ్‌షిప్ గ్రూప్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూ, ఈ బాధ్యత తనకు అప్పగించినందుకు లోక్‌సభ స్పీకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భారత్--సౌదీ అరేబియా మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా పార్లమెంటరీ స్థాయిలో తన వంతు కృషి చేస్తానని ఎంపీ స్పష్టం చేశారు.

# బ్రహ్మోత్సవాలలో స్వామివారికి విశిష్ట పూజలు

## శేష వాహనం లో విహరించిన శ్రీహరి.. సేవా సమితి కమిటీ మెంబర్ గందె నవీన్ కుమార్





**మహా వరంగల్ బ్యూరో:** శ్రీ బాలా నగర వెంకటేశ్వర స్వామి దేవాలయం లో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు ఉదయం సుప్రభాత సేవ అనంతరం అగ్ని ప్రతిష్ట, ధ్వజారోహణం, పూర్ణాహుతి తీర్థ అన్న ప్రసాద గోష్ఠి అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం సాయంత్రం 4 00 నుంచి 6 00 గంటల వరకు నారాయణీయం సామూహిక పారాయణం శ్రీవిల్లి పుత్తూరు స్వామి మనవాడః మహాముని శ్రీ శ్రీ శ్రీ శఠకోప ముని రామానుజ జీయర్ స్వామి వారిచే శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం లోని శ్రీమద్ భగవద్గీత పోటీలలో సువర్ణ పథకం సాధించిన జీయర్ స్వామి వారిచే మంగళా శాసనం లు ఇచ్చారు. అనంతరం స్వామి వారు శేష వాహనం లో నగరం లోని పుర వీధులలో విహరించారు. దేవతాహ్వానం అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ గోష్ఠి ఉత్సవాలలో అశేష భక్తజనం ఆలయం లోని సేవా సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన

# జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హన్మకొండ మహా:** హనుమకొండ వడ్డేపల్లి లోని ప్రభుత్వ పింగిలి బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ బుధవారం తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలోని పలు తరగతి గదులలో పరీక్ష జరుగుతున్న తీరును కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. పరీక్షకు ఎంతమంది విద్యార్థులకు గాను ఎంతమంది హాజరయ్యా రని డిఐఈవో ఎ. గోపాల్, పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ సునీత, డిపార్ట్మెంటల్ అధికారి రమేష్ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రంలో కల్పించిన సౌకర్యాలను అడిగి అక్కడి పరిసరాలను పరిశీలించారు. సీసీ కెమెరాల నిఘాలో ప్రశ్నాం త్రాలను ఓపెన్ చేసి ఇన్విజిలెటర్లకు అందజేసే గదిని కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో పరీక్షల నిర్వహణ సజావుగా ఉండేలా చర్యలు చేపట్టాలని, పరీక్షల నిర్వహణకు సంబంధించిన పలు సూచనలను కలెక్టర్ చేశారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ ఎగ్జామినేషన్ కమిటీ మెంబర్ కోటేష్, తదితరులు ఉన్నారు. అదేవిధంగా వడ్డేపల్లిలోని ఎస్సార్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను డీఐఈవో గోపాల్, ఇతర అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# పార్టీలకు అతీతంగా అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

## 52..6 వ డివిజన్ లలో రూ.2.30 కోట్ల పనులకు శంకుస్థాపన





**హన్మకొండ మహా:** ఎన్నికల వరకే రాజకీయాలు, అభివృద్ధి విషయంలో మాత్రం పార్టీలకు అతీతంగా ముందుకు సాగుతున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని 52వ డివిజన్ తో పాటు 6వ డివిజన్‌లలో సుమారు రూ.2.30 కోట్ల వ్యయంతో అంతర్గత సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, వర్షపు నీటి పారుదల సదుపాయాల అభివృద్ధి పనులకు స్థానిక కార్పొరేటర్ల తో కలిసి ఎమ్మెల్యే నాయిని శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే పలు ప్రాంతాల్లో దెబ్బతిన్న డ్రైనేజీ పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. వెంటనే సంబంధిత అధికారులను పిలిపించి మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే నైయింనగర్ ప్రధాన నాలాకు అనుసంధానంగా ఉన్న కాలనీల నాలాలను పరిశీలించిన ఎమ్మెల్యే, డ్రైనేజీ నిల్వలు తరచుగా ఏర్పడకుండా సమయాను కూలంగా శుభ్రపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ శాఖ అధికారులకు సూచించారు. వర్షాకాలంలో నీటి నిల్వల సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చాడ స్వాతి రెడ్డి, చెన్నం మధు, మాజీ డిప్యూటీ మేయర్ అశోక్ రావు,డివిజన్ అధ్యక్షులు తడుక సుమన్, శివాజీ నాయకులు బొమ్మతి విక్రమ్,సుగుణకర్ రెడ్డి,బాలు, దేవేందర్ రెడ్డి, లక్ష్మణ్, అశ్విన్ అధికారులు ఈ ఈ రవి కుమార్, డిఈ సారంగం, ఎఈ హరి కుమార్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలన మనందరి బాధ్యత

**బాల్యవివాహాలను ప్రోత్సహిస్తే కఠిన చర్యలు**
**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**
**ప్రచార రథాన్ని ప్రారంభించిన సీపీ**





**హన్మకొండ మహా:** బాల్యవివాహాలను చేసిన ప్రోత్సహించిన చట్టపరమైన చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హెచ్చరించారు. నిర్వహించిన బాల్యవివాహాల నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం మహిళా శిశు సంక్షేమ శాఖ, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ షేర్ ఎన్జీవో మరియు, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ వరంగల్ విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన ప్రచార రథాన్ని వరంగల్ కమిషనరేట్ కార్యాలయంలో బుధవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, బాల్యం అమూల్యమైన దశ అని పేర్కొన్నారు. బాల్యవివాహాలు పిల్లల చదువు, ఆరోగ్యం, శారీరక–మానసిక అభివృద్ధిపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని అన్నారు. చదువు మధ్యలో ఆగిపోవడం వల్ల జీవితాంతం ఎన్నో సమస్యలను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. బాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని, బాలికల విద్యను ప్రోత్సహిస్తూ ఉచిత విద్యను అందుబాటులోకి తీసుకొచ్చిందని గుర్తు చేశారు. బాల్యవివాహాలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. పిల్లలు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం అడిషనల్ డి సి పి రవి, ఏ. హెచ్. టి. యూ ఇన్స్ స్పెక్టర్ శ్యామ్ సుందర్, ఎస్.ఐ సుధాకర్, హెడ్ కానిస్టేబుల్ సమీయుద్దీన్,షేర్ స్వచ్ఛంద సంస్థ జిల్లాల కో –ఆర్డినేటర్ శిరీష, జ్యానేశ్వరి, జమున, ప్రశాంతి, కల్పన, గాయత్రి, చామంతి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జిడబ్ల్యూఎంసి కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే నాయిని




**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి బుధవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి, ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు ఛాంబర్ లో కార్పొరేటర్ల తో సమావేశమయ్యారు.ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రతినిధులుగా కార్పొరేటర్లు ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండటం తమ ప్రాథమిక బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రతి రోజు సాయంత్రం 3 నుంచి 5 గంటల వరకు ఫ్లోర్ లీడర్ ఛాంబర్ లో ప్రజలకు అందుబాటులో ఉండాలని, సమస్యలను స్వయంగా విని వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకూడదని, స్పందనలో జాప్యం అస్సలు ఉండకూడదని తెలిపారు.గత ప్రభుత్వం లో కాంగ్రెస్ పార్టీకి చెందిన నలుగురు కార్పొరేటర్లు ఉన్నప్పటికీ అభివృద్ధి పనులకు సరైన నిధులు కేటాయించలేదని విమర్శించారు. ప్రస్తుతం అన్ని డివిజన్లకు, పార్టీ భేదం లేకుండా బిఆర్ఎస్, బిజెపి డివిజన్లకు కూడా సమానంగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో రాజకీయాలకు స్థానం లేదని, ప్రజలే ప్రాధాన్యం అని పేర్కొన్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల అమలుపై కూడా స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. పశ్చిమ నియోజకవర్గం పూర్తిగా పట్టణ పరిధిలో ఉండటంతో చాలా మందికి ఇంటి స్థలాలు లేక ఎంపిక ప్రక్రియలో జాప్యం జరుగుతోందని వివరించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ రజాలి, మామిండ్ల రాజు యాదవ్, దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, చీకటి ఆనంద్, మానస రాంప్రసాద్, మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## రూ. 2.10 లక్షల సొత్తు చోరీ

**కేసు నమోదు.. దర్యాప్తు చేపట్టిన మట్టెవాడ పోలీసులు**

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ నగరం పాపయ్యపేట చమన్ లో భారీ చోరీ జరిగింది. తాళం వేసి ఉన్న ఇంట్లో గుర్తుతెలియని దుండగులు చొరికి పాల్పడి సుమారు రూ. 2.10 లక్షల విలువైన సొత్తును అపహరించిన ఘటన వరంగల్ చమ్మన్ పరిధిలోని పాపయ్యపేటలో చోటుచేసుకుంది.స్థానిక నివాసి అయిన స్వర్ణకారుడు తంగెళ్లపల్లి రవీందర్ రావు తన కోడలి ప్రసవం నిమిత్తం ఈనెల 19న ఇంటికి తాళం వేసి హైదరాబాద్ వెళ్లారు. మంగళవారం ఆయన తిరిగి వచ్చేసరికి ఇంటి తాళాలు పగులగొట్టి ఉన్నాయి. ఇంట్లోని డెస్క్ నుంచి 3.5 తులాల బంగారం (గొలుసు, ఉంగరం, కమ్మలు), అర కిలో వెండి తో పాటు రూ.10,000 నగదు చోరీకి గురైనట్లు బాధితుడు గుర్తించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు మట్టెవాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఇన్స్పెక్టర్ ఎన్ కరుణాకర్ రావు తెలిపారు.





## మట్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస దొంగతనాలు

**మహా వరంగల్ బ్యూరో:** ఇటీవల మట్టెవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస దొంగతనాలు చోటు చేసుకుంటున్నాయి. వరుస దొంగతనాలు జరగడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. మట్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్ఎస్కె సేవాసమాజ్ ప్రాంతంలో బుధవారం తెల్లవారుజామున ఒక ఇంట్లో దొంగతనం జరిగింది. బాధితురాలు దాస విజయ తెలిపిన వివరాల ప్రకారం ఉదయం ఆమె వాకింగ్ కు వెళ్ళిన సమయంలో, గుర్తుతెలియని వ్యక్తి ఇంట్లోకి ప్రవేశించి 2 తులాల బంగారు పుస్తెల తాడు, ఒక రియల్మి మొబైల్, తో పాటు రూ. 2,500 నగదు చోరీకి గురైందని ఆమె తెలిపారు. దొంగిలించబడిన సొత్తు విలువ సుమారు రూ. 99,500 ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని మట్వాడ ఇన్స్పెక్టర్ ఎన్ కరుణాకర్ రావు తెలిపారు.




# డబ్బు కోసం బావను హత్య చేసిన మరదలు

## హత్య కేసును ఛేదించిన హసన్పర్తి పోలీసులు

## నిందితురాలు అరెస్ట్ వివరాలు వెల్లడించిన ఇన్స్పెక్టర్ చేరాలు


**హన్మకొండ మహా:** తేదీ 24.02.2026 రోజున సిద్దాపూర్ గ్రామంలో బాల్నే మొగిలి తన ఇంటి వెనకాల మరణించి ఉన్నాడని తన కొడుకు బాల్నే రాజకుమార్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన హసన్పర్తి ఇన్స్పెక్టర్ వట్టే చేరాలు దర్యాప్తు నిర్వహించి, బుధవారం నిందితురాలు వంగ ఇందిర, తండ్రి లేట్ నారాయణ, వయస్సు 48, కులం గౌడ్ ను నమ్మదగిన సమాచారం మేరకు వంగపాడు గ్రామ శివారులో ఒఆర్ఆర్ దగ్గర అరెస్టు చేసి విచారించగా నిందితు రాలు హత్యకు ఉపయోగించిన కత్తినీ కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వంగ ఇందిర కు గత 30 సశీ.రాల క్రితం వివాహం జరిగి విడాకులు అయ్యాయి. కాగా తన భర్త తరపు వారు విడాకులు సమయంలో తిరిగి ఇచ్చిన డబ్బులు సుమారు 60,000 వేలు రూపాయలు తన బావ అయిన బాల్నే మొగిలి తన వద్ద ఉంచుకొని అప్పటినుంచి వాటిని ఇస్తా అంటూ ఇవ్వకుండా ఆ డబ్బులను వాడుకున్నాడు. అదే క్రమంలో తన అక్క బాల్నే సరోజిన గత మూడు నెలల క్రితం మరణించగా తన బావ బాల్నే మొగిలి సొంత గ్రామమైన సిద్ధాపూర్ కు వచ్చి ఒకే ఇంట్లో ఇద్దరు ఉంటుండగా డబ్బుల విషయం అడుగగా తన పై అసభ్యకరంగా మాట్లాడి ఇంట్లో నుండి వెళ్లిపోవాలని చాలాసార్లు గొడవ చేయగా బాల్నే ఇందిరా ఎలాగైనా తన బావను హత్య చేయాలని పథకం ప్రకారం మంగళవారం ఉదయం సుమారు 6 నుండి 7 గంటల మధ్యలో బాల్నే మొగిలి లేచి కాలకృత్యాలు తీర్చుకునే సమయంలో ఇంటి వెనకాల మొగిలి ని వెనక నుండి నెట్టివేసి కింద పడవేసి రాయితో, కత్తి, కర్రతో, విచక్షణారహితంగా ముఖం పై దాడి చేసి బాల్నే మొగిలి చనిపోయినాడని నిర్ధరించుకొని ఇంట్లో నుండి వెళ్ళిపోయింది. కేసు నమోదు చేసుకున్న హసన్పర్తి పోలీస్ ఇన్స్పెక్టర్ చేరాలు 24 గంటల్లోనే కేసును చేదించి నిందితురాలని అరెస్ట్ చేశారు.



# యువత చూపు నాయిని వైపు

**హన్మకొండ మహా:** వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమం పట్ల యువత భారీగానే ఆసక్తులవుతున్నారు. ఈ మేరకు నియోజకవర్గ పరిధిలో సుమారు 100 యువకులు స్వచ్ఛందంగా కాంగ్రెస్ నాయకులు పల్లె రాహుల్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ చేరారు. వారికి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రానున్న రోజుల్లో యువతే రాజకీయాల్లో కీలక భూమిక పోషిస్తారని క్షేత్ర స్థాయి నుంచే పార్టీ పునర్నిర్మాణం చేపట్టాలని యువతకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అందరూ కలిసికట్టుగా పార్టీ అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడాలని కోరారు.





# ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

**మహా వరంగల్ బ్యూరో:** ఇంటర్ వార్షిక పరీక్షలు బుధవారం నుండి ప్రశాంతంగా ప్రారంభమైనట్లు జిల్లా మాధ్యమిక విద్యాధికారి డాక్టర్. శ్రీధర్ సుమన్ తెలిపారు. ఇంటర్ బోర్డు ఆదేశాల 26 థియరీ పరీక్షా కేంద్రాల్లో పరీక్షా నిర్వహణను కూలంకశంగా పరిశీలించడానికి పలు పర్యవేక్షక బృందాలను నియమించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారం మండలస్థాయి 26 మంది అధికారులను, జిల్లా స్థాయిలో ఇద్దరు డీఈసీ సభ్యులు, 1 ఫ్లయింగ్ స్క్వాడ్, 4 సిట్టింగ్ స్క్వాడ్ సిబ్బంది విస్తృతంగా పర్యవేక్షించి ఆయా పరీక్షా కేంద్రాల్లో పరీక్షలను సమీక్షించారు. 26 పరీక్షా కేంద్రాల్లో వైద్య సిబ్బంది మరియు బందోబస్తు సిబ్బంది విధులు నిర్వహించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లోని గదుల్లో సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేసారు. గదుల్లో డ్యుయల్ డెస్కులు, గాలి, నీరు, విద్యుత్, ఫ్యాన్లు, నీటి వసతి ఉండేలా చర్యలు తీసుకున్నారు. తొలి రోజు పరీక్షలో జనరల్ మొత్తం 5680 విద్యార్థులకు గాను 5491 హాజరయ్యారు 189 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ మొత్తం 767 విద్యార్థులకు గాను 694 హాజరయ్యారు 73 మంది గైర్హాజరయ్యారు. పరీక్షలను డీఈసీ సభ్యులు మాధవరావు, విజయ నిర్మలలు పూర్తిస్థాయిలో పర్యవేక్షించారు.



# స్నేహ బంధాలకు వేదికగా జర్నలిస్ట్ కప్ క్రికెట్ టోర్నమెంట్

## మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు

**పినపాక,మహా:** పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జర్నలిస్టులకు క్రికెట్ టోర్నమెంట్ అధికారులు, ప్రజాప్రతినిధులు, జర్నలిస్టుల స్నేహ బంధాలకు వారిదిగా నిలుస్తుందని పినపాక మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. బుధవారం ఉదయం పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఎల్చిరెడ్డిపల్లి క్రికెట్ గ్రౌండ్లో నిర్వహిస్తున్నటువంటి జర్నలిస్ట్ కప్ క్రికెట్ టోర్నమెంట్ కి వారు గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రికెట్ గ్రౌండ్ లో  మొక్కలు నాటారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని మ్యాచ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం వలన స్నేహ భావాన్ని పెంపొందించడంతోపాటు సమాజంలో సానుకూల వాతావరణం నెలకొంటుందని పేర్కొన్నారు. నిత్యం విధినిర్వహణలో ఎంతో ఒత్తిడిలో ఉండే ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు ఇలాంటి క్రీడా పోటీల్లో పాల్గొనడం వలన మానసికంగా ఉత్సాహంగా ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వహిస్తున్న జర్నలిస్టులు అభినందించారు. టోర్నమెంట్ నిర్వహనకు అన్ని విధాల సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సోడె విజయలక్ష్మి, నూపా బాపునమ్మ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి, పాలిశెట్టి సత్తిబాబు, మాజీ ఎంపీపీ గుమ్మడి గాంధీ,ముక్కు నాసర్ రెడ్డి, కొండేరు రాము, కొండేరు భూషణం, ముక్కు వెంకటేష్ రెడ్డి, కంది సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.



